తొలిరోజే విద్యాకానుక పంపిణీ



విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఈఓ లీలారాణి



పెద్దపంజాణి: శ్రీరామాపురం స్కూల్‌లో విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప

- అట్టహాసంగా స్కూళ్ల పునఃప్రారంభం
- అన్ని ప్రభుత్వ స్కూళ్లలో జగనన్న విద్యాకానుక కిట్ల అందజేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

పలమనేరు: నియోజవర్గవ్యాప్తంగా స్కూళ్లు సోమవారం అట్టహాసంగా స్కూళ్లు ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు పండుగ వాతావరణంలో జగనన్న విద్యాకానుక కిట్లను అందించారు. ఈ సందర్భంగా పలమనేరు ఎంఈఓ లీలారాణి దొడ్డిపల్లి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మండలంలోని 69 పాఠశాలల్లో సోమవారం జగనన్న విద్యాకానుకల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఒకటి నుంచి పదోతరగతి పిల్లలకు అవసరమైన విద్యాసామగ్రిని అందజేసి ఈ విద్యాసంవత్సరాన్ని ఘనంగా మొదలు పెట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఎంతగానో బాగుపడిన సర్కారు స్కూళ్లలోనే తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, సర్పంచ వనితకళ, హెచ్‌ఎంలు నేతాజీ, శ్రీనివాసులు, ఎంపీటీసీ నాగరత్న, ఈశ్వర్‌రెడ్డి, మల్లీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువులకు పేదరికం అడ్డుకాకూడదనే..

పెద్దపంజాణి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పేదరికం అడ్డుకాదని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరామాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చివరలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ జీడీ బాబు, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచ్ అర్చన, పీఎంసీ చైర్మన్ ప్రమీద, పీఎస్ వెంకటరత్నమ్మ, హెచ్‌ఎం నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

గంగవరం: మండలకేంద్రంలోని గంగవరం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతిచంద్రప్ప, సర్పంచ్ చంద్రమ్మ, ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. కల్లుపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్న ఆశయంతో విద్యకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో నాయకులు, ఎస్‌ఎంసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు.

వి.కోటలో..

వి.కోట: రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తోందని ఎంపీపీ యువరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేస్తున్న జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, మండల కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, నాయకులు కుమార్‌రాజా, పీఎస్ హరికుమార్, శశికళ, హెచ్‌ఎం దామోదరం, పాఠశాల కమిటీ చైర్మన్ నవనీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం

గుడుపల్లె: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ కృష్ణమూర్తి సోమవారం విద్యార్థులకు విద్యాకానుకను అందించారు. వారు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు విద్యాకానుక అందించడం మన అదృష్టం అన్నారు. మండలంలో 79 జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 6464 మంది విద్యార్థులకు విద్యాకానుకను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, సర్పంచ్ చెన్నరాయన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటాచలం పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థికి ఉన్నతస్థాయి చదువులు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు. మండలంలోని బైరెడ్డిపల్లె జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సాయిలీల, హెచ్‌ఎంలు విశ్వనాథయ్య, గౌహర్‌సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండలకేంద్రం రామకుప్పం బాలికల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నేతలు విద్యాకానుక కిట్లను అందజేశారు. అనంతరం విద్యాకానుక కిట్లను అందుకున్న విద్యార్థులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలవ్యాప్తంగా మొత్తం 8,324 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి, పార్టీ టౌన్ అధ్యక్షుడు అప్పి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు రాజేశ్వరి, హెచ్‌ఎం జయశ్రీ పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లెలో ..

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి విద్యార్థులకు విద్యా కనుకను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ విజయశేఖర్, హెచ్‌ఎంలు తాతయ్య, లక్ష్మీదేవి, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్, సుధారాణి, ఎంపీటీసీలు లక్ష్మీ, సిరాజున్నీసా, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీనాక్షి, హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

సదుం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక మహాత్మా జ్యోతీరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ కిట్లు ఎంతో నాణ్యంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల హైస్కూల్లో జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు అందజేశారు. మండలంలో మొత్తం 2,888 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈఓ సిద్ధరామయ్య, హెచ్‌ఎం సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పోకల చంద్ర, నాయకులు ప్రభాకర్, గోవర్ధన్, మునస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ శోభ

సోమల: నాడు–నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ శోభను సంతరించుకున్నాయని వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి అన్నారు. పొదలగుంటపల్లె పంచాయతీ తుగడంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: మండలంలోని 77 పాఠశాలల్లో 4,738 మంది విద్యార్థులకు విద్యాకానుక కిట్లను పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు. చౌడేపల్లె ఉన్నతపాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జీవీకే కిట్లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం నాగరాజురెడ్డి, సర్పంచ్ వరుణ్ పాల్గొన్నారు.



గంగవరంలో..



వి.కోటలో..



గుడుపల్లెలో విద్యాకానుకను అందిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి



రామకుప్పంలో ..



రొంపిచెర్లలో..



విద్యాకానుక పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి



సోమల: తుగడంవారిపల్లె పాఠశాలలో..



పులిచెర్లలో..

జగనన్న విద్యాకానుక పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, డీవైఈఓ

పుంగనూరు: విద్యార్థులకు జగనన్న విద్యాకానుక వరం లాంటిదని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జెడ్పీ హైస్కూల్, గూడూరుపల్లె హైస్కూల్‌లో డీవైఈఓ కృష్ణప్పతో కలిసి జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. మంగళం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు రాజారెడ్డి, రాంమోహన్ రెడ్డి, పట్టణంలోని ప్రైమరీ స్కూల్‌లో కౌన్సిలర్ అర్షద్‌అలీ, ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాధమ్మ, వెంకట్రమణ, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు మెరుగైన పోషకాహారం



రాగిజావ పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం కుసుమాంబ

సోమల: విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు నంజంపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కుసుమాంబ తెలిపారు. సోమవారం ఉదయం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. పోషకాహారం సరిగ్గా తీసుకోకపోతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. మధ్యాహ్న భోజనం కూడా నాణ్యతగా ఉండేలా చూడాలని భోజన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పీసీ కమిటీ చైర్మన్ రస్నా పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పెద్దపంజాణి: మండలకేంద్రం పెద్దపంజాణిలో సోమవారం 20 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. గ్రామంలో కర్ణాటక మద్యం అమ్ముతున్నారనే సమాచారం రావడంతో దాడులు చేయగా నసీమా అనే మహిళ పట్టుబడినట్లు ఎస్‌ఐ చెప్పారు. ఆమె వద్ద నుంచి 20 టెట్రాప్యాకెట్లు(90ఎంఎల్) స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండు నిమిత్తం కోర్టులో హాజరు పరచినట్లు చెప్పారు.

సినారెకు నివాళి



నారాయణ రెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న తెలుగు సాహిత్య సమితి సభ్యులు

పలమనేరు: ప్రముఖ సినీగేయ రచయిత సీ.నారాయణ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యాలయంలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు మాట్లాడుతూ సినారె రాసిన సినీ గేయాలు తెలుగు జాతి ఉన్నంతవరకు వెలుగుతూనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో రచయితలు, కవులు పుష్ప, శివశంకర్‌రెడ్డి, గురుమూర్తి, ఉమ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

సదుం: వివాహితను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మారుతి సోమవారం రాత్రి తెలిపారు. మండలంలోని దొడ్డివారిపల్లెకు చెందిన నాగభూషణం తన వదిన సుజాతను నాలుగు నెలలుగా మద్యం మత్తులో వేధిస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

పూతలపట్టు : మండలంలోని కోట్లపల్లెలో సోమవారం వేము ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. సేంద్రియ సాగుతో కలిగే లాభాలను వివరించారు. దిగుబడి, నాణ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రసాయనిక మందుల వాడకంతో కలిగే అనర్థాలపై రైతులకు పలు విషయాలను తెలిపారు.

పల్లెల్లో ఎంఎల్‌హెచ్‌పీలే కీలకం



మాట్లాడుతున్న డీఐఓ రవిరాజు

చిత్తూరు రూరల్: పల్లెటూళ్లలో ఎంఎల్‌హెచ్‌పీలే కీలమని డీఐఓ రవిరాజు అన్నారు. చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం ఎంఎల్‌హెచ్‌పీలకు ప్రథమ చికిత్స, పాము కాటు వైద్యంపై 4వ విడత శిక్షణ కార్యక్రమాన్ని డీఐఓ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఎంఎల్‌హెచ్‌పీలు పని చేయాలన్నారు. మాతా–శిశు మరణాలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. పాము, తేలు, కుక్కకాట్లకు తక్షణం ప్రథమ చికిత్స అందించాలన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, క్షయ, కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన వైద్యం అందేలా చూడాలన్నారు. అధికారులు రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

రెండు వర్గాలపై కేసు నమోదు

పుంగనూరు : సోమల మండలంలోని నెల్లిమంద పంచాయతీలో ప్రజాశాంతికి భంగం కలిస్తున్న ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ మునిప్రసాద్ సోమవారం తెలిపారు. వివరాలు.. మండలంలోని నెల్లిమంద పంచాయతీ చింతలవారిపల్లెకు చెందిన జంగం వినోద్ కుమార్, తులసమ్మ, అరుణ, ముని, వెంకటస్వామి, కవిత, మునెమ్మ, మరో వర్గం కోటకొండ వెంకటరమణ, కుమారి, నాగేశ్వరరావు గ్రామంలో అలజడి సృష్టించినందున వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పని వద్దు.. బడి ముద్దు

పుంగనూరు: సమాజంలోని బాల కార్మికులను పనులను ఆపించి పాఠశాలల్లో చేర్పించాలని, పని వద్దు.. బడి ముద్దు అనే నినాదాన్ని తీసికెళ్లి అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు సూచించారు. సోమవారం మేలుపట్ల ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ బాలకార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. చిన్నపిల్లలను పనులకు వినియోగించుకోవడం నేరమన్నారు. ఇటుక బట్టీలు, హోటళ్లు, పొలం పనుల్లో బాలలను వినియోగిస్తే జరిమానాతో పాటు శిక్షార్హులని తెలిపారు. చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, విద్యాహక్కు గురించి చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది వెంకట్రమణ, లేబర్ ఆఫీసర్ మధుబాబు, హెచ్‌ఎం మాధురి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న న్యాయమూర్తి వాసుదేవరావు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ చేతుల మీదుగా సోమవారం 10 మందికి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.3.38 లక్షల చెక్కులను అందజేశారు. గెలసంవారిపల్లెకు చెందిన రాధకు రూ.34వేలు, కల్లూరుకు చెందిన సయ్యద్‌బాషాకు రూ.55 వేలు, ఫరీదాకు రూ.32వేలు, రషీద్‌కు రూ.40వేలు, కొమ్మిరెడ్డిగారి పల్లెకు చెందిన సుమంత్‌కు రూ.45 వేలు, ఆర్.వడ్డిపల్లెకు చెందిన మునిచరణ్ రూ.20వేలు, తెట్టుపల్లెకు చెందిన లత రూ.28 వేలు, జాండ్రపేటకు చెందిన చంద్రమౌళికి రూ.28 వేలు, రెడ్డివారిపల్లెకు చెందిన ఇమాంఖాన్‌కు రూ.32 వేలు, గొల్లపల్లెకు చెందిన రామ్మూర్తికి రూ.24వేల చొప్పున అందజేశారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, సర్పంచ్‌లు షుకూర్, మునిరత్నం పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కర్ణాటక మద్యం స్వాధీనం

చిత్తూరు అర్బన్: బంగారుపాళ్యం మండలంలో సోమవారం ఎస్‌ఈబీ అధికారులు దాడులు చేసి టేకుమందకు చెందిన శేఖర్(25) నుంచి 20 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దాడుల్లో సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ మోహన్‌బాబు, సిబ్బంది సుబ్రమణ్యం, కిరణ్, మమత, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

‘ఆ టీచర్లు వద్దంటూ ఆందోళన’

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలంలోని సిద్ధంపల్లె ఉన్నత పాఠశాలలో టీచర్ల మధ్య ఆధిపత్యపోరు తారస్థాయికి చేరింది. ఉపాధ్యాయుల పంతానికి సోమవారం తల్లిదండ్రులు, పిల్లలు రోడ్డెక్కారు. ఆ టీచర్లు వద్దంటూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. వివరాలు..సిద్ధంపల్లె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య వర్గపోరు 5 ఏళ్లుగా కొనసాగుతోంది. ఇద్దరి టీచర్ల మధ్య మొదలైన గొడవ చిలికిచిలికి గాలివానలా మారింది. దీనికి తోడు స్కూల్ ఎన్నికలలో దాతగా పెత్తనం చెలాయిస్తున్న వ్యక్తి వ్యవహరిస్తున్న తీరు వెరసి ఇక్కడ వర్గపోరుకు మరింత ఆజ్యం పోసింది. మూడు నెలలకు క్రితం డీవైఈఓ స్కూలుకు వచ్చిన టీచర్లను హెచ్చరించినా వారు తీరు మారలేదు. ప్రధానంగా హెచ్‌ఎంను స్కూల్ నుంచి పంపించాలని ఓ టీచర్ పిల్లల తల్లిదండ్రులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్‌ఎంపై నూరిపోశారు. దీంతో తల్లిదండ్రులు ఊగిపోయి టీచర్లు వద్దంటూ ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు టీచర్లపై బెత్తం ఝుళిపించి, స్కూలు దారిలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీ కోసమే పోరాడతా



ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డిని అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పలమనేరు: తన చివరి రక్తపు బొట్టుదాకా వైఎస్సార్‌సీపీ కోసమే పోరాడుతానని పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ సమీపంలో సోమవారం జరిగిన నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో పార్టీ ప్రారంభం నుంచి పార్టీ కోసమే కష్టపడ్డామని తెలిపారు. ఇందుకోసం శ్రమించిన చాలామందికి తాను ఎన్నటికీ రుణపడి ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ అభ్యున్నతి కోసం తప్పక కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండిసుధా, కోదండరామయ్య, రహీంఖాన్, అరుణ్‌కుమార్‌రెడ్డి, జైకుమార్, రాజేష్, ఎమ్మార్ వేణు, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గజేంద్ర, ప్రసాద్, జగ్గ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



ప్రపంచ కార్మికుల దినోత్సవం నిర్వహిస్తున్న న్యాయవాదులు

పలమనేరు: పట్టణ సమీపంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో స్థానిక న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్మికులను యాజమాన్యం వేధిస్తే ఇబ్బందులు తప్పవని సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ రంజిత్‌షా, న్యాయవాదులు రవి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు బాధ్యతగా పనిచేయండి



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో తీసుకువచ్చిన వలంటీర్లు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దండికుప్పం పంచాయతీ చౌడంపల్లి క్రాస్‌లో వలంటీర్లకు సత్కారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలువురు వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టేలా వలంటీర్లు పని చేయాలని సూచించారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, రెస్కో డైరెక్టర్ కోదండరెడ్డి, నాయకులు చెంగప్ప, పెద్దన్న, కృష్ణమూర్తి, బుల్లెట్ దండపాణి తదితరులు ఉన్నారు.

విద్యాకానుక పంపిణీ..

మండల కేంద్రంలోని శాంతిపురం ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు విద్యాకానుక సామగ్రిని ఎమ్మెల్సీ భరత్ అందజేశారు. విద్యార్థులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, కోదండరెడ్డి, పెద్దన్న, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

వైభవంగా ధ్వజారోహణం

కుప్పం: పట్టణం సమీపంలోని గుత్తార్లపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీతిమ్మరాయస్వామి దేవస్థానంలో కుంభాభిషేకం సందర్భంగా అంకురార్పణ, ధ్వజారోహణం, గణపతి పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉద్భవమూర్తి తిమ్మరాయస్వామి ఆలయప్రాంగణంలో ప్రత్యేక దీపాలంకరణ చేసి, మహాకుంభాభిషేకం మేళా చేపట్టారు. ఉదయం మహాగణపతి, గోపూజ, యాగశాల ప్రవేశం తదితర పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు సహస్ర నామావళి పూజలు జరిపించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం సాయంకాల అర్చన, వాస్తుహోమం, ధ్యానదీవాశం, వాస్తుబలి పూజలు నిర్వహించారు. దీంతో తిమ్మరాయస్వామి మహాకుంభాభిషేకం మొదటిరోజు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.



గణపతి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

నేడు గోపురకలశ ప్రతిష్ఠ..

శ్రీప్రసన్న తిమ్మరాయస్వామి మహాకుంభాభిషేకం మహోత్సవం సందర్భంగా రెండవరోజు మంగళవారం గోపుర కలశ ప్రతిష్ఠ, హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.